**ప్రియాంబుల్:**

విషయం : నగర పంచాయతి మేడ్చల్ – మంచినీటి కోళాయిల నెలసరి చార్జీలు మరియు విరాళాములు పెంచుటగాను పరిపాలనా ఆమోదము పొందుట గురించి.

తెలంగాణ ప్రభుత్వము వారు తమ జి.ఓ.యం.యస్.నెం.106, తేది:22.03.2013 ద్వారా అత్వేల్లి, కలుపుతు నగర పంచాయతి మేడ్చల్‌గా ఏర్పాటు చేసినారు. ఆ గ్రామము మంచి నీటి సరఫరా చార్జీలు వివిధ రకాలుగా ఉన్నవి. నగర పంచాయతి మేడ్చల్ పరిధిలో ప్రస్తుతము మంచినీటి సరఫరా మిషన్ భగీరథ మరియు బోరు బావుల ద్వారా ఇ.యల్.ఎస్.,ఆర్.జి.యల్. ఎల్.ఎస్.ఆర్ ట్యాంకులు నింపి పంపించేయటం జరుగుచున్నది. అందుకుగాను కరెంటు బిల్లులు మరియు ఇతర మెంటనెన్స్ ఖర్చులు మొత్తము రూ॥100.00 లక్షలు ఒక

సంవత్సరమునకు అగుచున్నవి. ప్రస్తుతము నీటి పన్ను మరియు కుళాయి కంట్రిభూషన్ ద్వారా వచ్చే ఆదాయము కన్నా నీటి సరఫరాపై వచ్చుచున్న ఖర్చు అధికముగా ఉన్నది.

కావున అట్టి ఖర్చులను తగ్గించుటకు గాను మంచినీటి వినియోగ చార్జీలను ఈ క్రింద తెలిపిన విధంగా విధించుటకు నిర్ణయించడమైనది.

## ప్రతిపాదన నెలసరి నీటి చార్చీలు

| క్రమ సంఖ్య | నీటి కోళాయి కనెక్షన్ వివరములు | ప్రస్తుతం అమలులో ఉన్న రెట్లు నెలకు | ప్రతిపాదన రేట్లు నెలకు |
|---|---|---|---|
| 1 | నివాస గృహమునకు కోళాయి కనెక్షన్ ( 15 యం.యం.డయా) | రూ॥ 60/- ( ఒక కుళాయికి) | ఒక నెలకు రూ॥100/- ( ఒక కుళాయికి) |
| 2 | నివాసేతర గృహమునకు కోళాయి ( 15 యం.యం.డయా) | రూ॥250/- ( ఒక కుళాయికి) | ఒక నెలకు రూ॥300/- ( ఒక కుళాయికి) |

### ప్రతిపాదన నీటి కొళాయి కనెక్షన్ విరాళములు మరియు పన్నులు

| క్రమ సంఖ్య | నీటి కోళాయి కనెక్షన్ వివరములు | ప్రస్తుతం అమలులో ఉన్న రెట్లు నెలకు | ప్రతిపాదన రేట్లు నెలకు |
|---|---|---|---|
| 1 | 15 యం.యం. (1/2 ఇంచు)డయా నివాస గృహమునకు కుళాయి విరాళము (బి.పి.యల్) నివాస గృహములు | రూ॥200/- ( ఒక కుళాయికి) | రూ॥1/- ( ఒక కుళాయికి) |
| 2. | 15 యం.యం. (1/2 ఇంచు) డయా నివాస గృహమునకు కుళాయి విరాళము (బి.పి.యల్) నివాస గృహములు | రూ॥4000/- నుండి రూ॥5000/- ( ఒక కుళాయికి) | రూ॥5000/- ( ఒక కుళాయికి) |
| 3 | 20 యం.యం. (3/4 ఇంచు) డయా నివాస గృహమునకు కుళాయి విరాళము | - | రూ॥25000/- ( ఒక కుళాయికి) |

కనుక నగర పంచాయతి మేడ్చల్ యందు పై తెలిపిన విధముగా నీటి కోళాయి కనెక్షన్లల కొరకు విరాళము మరియు నీటి పన్నులు అమలు పరుచుటకు ఆమోదము కొరకు తమరియందు ఉంచనైనది.